ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సర్వీసెస్ వెల్ఫేర్ - ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం – ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘానికి 2018-2019 ఆర్థిక సంవత్సరానికి వార్షిక గ్రాంటుగా రూ.4,00 లక్షలు (అక్షరాల నాలుగు లక్షల రూపాయిలు) మంజూరు చేయుట- ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (సర్వీసెస్ వెల్ఫేర్) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.234. తేది : 01 -02-2019.

ఈ క్రింది వాటిని

చదవండి:-

1) జి.ఓ.ఆర్.టి.సంఖ్య.271, సాధారణ పరిపాలన (ఎస్.డబ్లు్య.II) శాఖ, తేది 23.01.2014.
2) జి.ఓ.ఆర్.టి.సంఖ్య.646, సాధారణ పరిపాలన (ఎస్.డబ్లు్య.) శాఖ, తేది 20.03.2018..
3) అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి దరఖాస్తు తేది 02.01.2019.

>><<

ఉత్తరువు:

అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం □□□□ పైన పేర్కొన్న దరఖాస్తు 3లో తెలియజేసిన పరిస్థితులను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, 2018-19 ఆర్థిక సంవత్సరానికి వార్షిక గ్రాంటుగా అవగాహన, ప్రవర్తన సదస్సులను, ఆరోగ్య పరీక్షా కేంద్రాలు, సాంస్కృతిక మరియు క్రీడల నిర్వహణ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోనడానికి రూ.4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయిలు) ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘానికి మంజూరు చేయటమైనది.

2. పై (1) వ పేరాలో మంజూరు చేసిన వ్యయాన్ని " ఎం హెచ్ .2070 – ఇతర పరిపాలన సర్వీసులు – ఎంహెచ్ – 800 – ఇతర వ్యయం – ఎస్.హెచ్ (05) – రాష్ట్ర వేడుకలకు సంబందించిన చార్జీలు - 310 – సహాయక గ్రాంట్లు 312 – ఇతర సహాయక గ్రాంట్లు" కు డెబిట్ చేసి 2018-19 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెటు కేటాయింపు నుండి భరించాలి.

3. ప్రభుత్వం వారు 1వ పేరాలో మంజూరు చేసిన సొమ్మును సంక్షేమ కార్యకలాపాలు నిర్వహించవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని కోరడమైనది మరియు అవగాహన, ప్రవర్తన సదస్సులను, ఆరోగ్య పరీక్షా కేంద్రాలు, సాంస్కృతిక మరియు క్రీడల నిర్వహణ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదలైన వాటిని నిర్వహించవలసిఉన్నది. అధ్యక్షురాలు / కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్వహించిన వాటికి సంబంధించి, వినియోగ సర్టిఫికేట్, ఆడిట్ అకౌంట్స్ మరియు ఒరిజినల్ బిల్లులు సమర్పించవలసి ఉంటుంది. లేనియెడల మంజూరు చేసిన సొమ్ము మొత్తము తిరిగి అధ్యక్షురాలు /కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి నుండి తిరిగి రాబట్టు కొని, తదుపరి ఏ విధమైన గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరు చేయకుండా మరియు తగు చర్య తీసుకోబడుతుంది.

4 సాధారణ పరిపాలన (క్లెయిమ్స్–సి) శాఖ వారు పై (1) వ పేరాలో మంజూరు చేసిన సొమ్మును డ్రా చేసి ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఎ.పి. సెక్రటేరియట్, వెలగపూడి వారికి చెందిన బ్యాంకు ఎకౌంటు నెం.62477905585, ఐఎఫ్ఎస్.సి కోడ్ : ఎస్ బిఐఎన్ 0018884, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, సెక్రటేరియట్ బ్రాంచ్, వెలగపూడి కు చెల్లిస్తూ, సాధారణ పరిపాలన (సర్వీసెస్ వెల్ఫేర్) శాఖ కు సమాచారాన్ని తెలియజేయాలి.

5. జి..ఓ.ఆర్.టి.నెం..1141, సాధారణ పరిపాలన (ఓ.ఎం.III) శాఖ, తేది 24.05.2018 ప్రకారముగా ఈ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ సమ్మతి అవసరము లేదు.

6. ఈ జి.ఓ డబ్లు్యడబ్లు్యడబ్లు్య.ఎపి.జిఓవి.ఇన్/జిఓఐఆర్ వెబ్ సైట్ లో లభ్యంగా ఉంది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) &
ప్రభుత్వ కార్యదర్శి (సర్వీసులు) (ఎఫ్ఎసి)

.వీరికి:

అధ్యక్షురాలు / కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘము , సెక్రటేరియట్ బిల్డింగ్, వెలగపూడి,

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ.

అకౌంటెంట్ జనరల్ వారికి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

డిప్యూటీ పే & అకౌంట్స్ ఆఫీసర్, సెక్రటేరియట్ బ్రాంచ్, వెలగపూడి.

పే & అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

డైరెక్టర్ అఫ్ ట్రేసరీస్ & అకౌంట్స్, విజయవాడ

దీని ప్రతిని

ఫైనాన్సు (ఎఫ్ ఎం యు .జి ఎ డి.1) శాఖ.

ప్రభుత్వ కారదర్సి (సర్వీసెస్) వ్యక్తిగత కార్యదర్శికి

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి